
సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రాన్ని అమ్ముతరు

- బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తరు
- పార్టీ టికెట్లు అమ్ముకునే రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అమ్ముతాడు
- రాజకీయ బ్రోకర్లుగా కోమటిరెడ్డి బ్రదర్స్
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 30 : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రాన్ని అమ్ముతారని, బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరులో జరిగిన సీఎం ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేసినందుకు బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలతో ఓటర్లను మభ్యపెడుతున్నారని, మోసపావొద్దని సూచించారు. కర్ణాటకలో రైతులకు రోజుకు 5గంటల విద్యుత్‌ను మాత్రమే ఇస్తున్నామని స్వయంగా ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చెప్పడంతోనే కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, మళ్లీ కాంగ్రెస్ చేతిలోకి అధికారం వెళ్తే నాశనం చేస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్ముకునే రేవంత్‌రెడ్డి.. రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని కూడా అమ్ముతాడని విమర్శించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ బ్రోకర్లుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టర్ల కోసం బీజేపీకి అమ్ముడుపోయాడని దుమ్మెత్తిపోసిన రేవంత్‌రెడ్డి తిరిగి మునుగోడు కాంగ్రెస్ టికెట్‌ను ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టో చాలా బాగుందని ప్రజలందరూ హర్షిస్తూ గ్రామగ్రామాన కేసీఆర్‌కు జేజేలు పలుకుతున్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, పూర్ణచందర్‌రాజు, యాస ఇంద్రారెడ్డి, బాషబొయిన ఉప్పలయ్య, కోరె భిక్షపతి, మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, కోరటికల్ సర్పంచ్ సత్తయ్యగౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరిగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములుగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కోరె వెంకన్న, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

# గొంగిడి సునీత గెలుపు ఖాయమైనట్టే..

- ప్రజా ఆశీర్వాదన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరికలు


యాదగిరిగుట్టలో వివిధ పార్టీల నాయకులను గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 30 : ఆలేరు పట్టణంలో ఆదివారం జరిగిన ప్రజా ఆశీర్వాదన సభకు మద్దతు పలికేందుకు వచ్చిన అశేష ప్రజానీకాన్ని చూస్తుంటే బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత గెలుపు ఖాయమైపోయిందని తెలుస్తుందని, మెజార్టీ కోసమే ప్రచారం ఉంటుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో తుర్కపల్లి మండలానికి చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు మహేందర్‌రెడ్డి గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రసంగంతో బీఆర్ఎస్ క్యాడర్‌లో మరింత ఉత్సాహాన్ని నింపిన్నట్లయిందన్నారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, ఆలేరును మరింతగా అభివృద్ధి చేసుకునే వీలుందన్నారు. ఇప్పటికే జరిగిన అభివృద్ధితో పాటు మరో రెండు మండలాలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల మంజూరు, ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా మార్చుకోబోతున్నామని చెప్పారు. ఎన్నికలొస్తున్నాయంటే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఊర్లల్లో పడి దొంగ వాగ్ధానాలు ఇస్తుంటారని, వారి మాటలను నమ్మి మోసపొవద్దని ఓటర్లకు సూచించారు. విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీకి ఓటేయాలన్నారు. ప్రజాఆశీర్వాదన సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తుర్కపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపనేని నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగాయిపల్లి నర్సింహారెడ్డి, ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్‌నాయక్, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అర్గనైజర్ సెక్రటరీలు షాదుల్లా, వంగాల ఉదయ్‌కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి సోమవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాజాపేట మండలంలోని దూది వెంకటాపురానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు నీల మధుసూధన్, సీనియర్ నాయకులు యెమ్మ పురుషోత్తం, తుట్కూరి సత్తిరెడ్డి, ఎర్రోళ్ల రాజు, దగ్గుల కిష్టయ్య, గుండాల మండలంలోని మరిపడగకు చెందిన బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు తాటి వెంకన్న, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు గూడెపు యాకన్న, సీనియర్ నాయకులు ఇంద్రాల శ్రీను, దూదిమెట్ల మల్లేశ్, గుగ్గిల్ల నర్సయ్య, ఉడుత సంపత్, ఎల్లయ్య గులాబీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో రాజాపేట జడ్పీటీసీ చామకూర గోపాల్, సర్పంచులు వస్పరి విష్ణు, దుంపల శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వస్పరి రవి, అనంతుల చంద్రశేఖర్, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు గోల్కొండ భిక్షపతి, చొప్పరి సోమయ్య, యువజన నాయకుడు హరిదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆలేరు గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఆలేరు రూరల్, అక్టోబర్ 30 : ఆలేరు పట్టణంలో ఆదివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండలంలోని కొలనుపాకలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరులో ఎప్పుడు ఇలాంటి సభ జరగలేదని, భారీ సంఖ్యలో జనం వచ్చారన్నారు. మరోసారి ఆలేరు గడ్డపై ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు కోటగిరి పాండరి, ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వంగాల శ్రీశైలం, నాయకులు కోటగిరి ఆంజనేయులు, మొరిగాడి అశోక్, కొంతం శ్యామ్, మొరిగాడి శ్రీనివాస్, బండ మహేందర్, బండి నరేందర్ పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరికి రిమాండ్

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 30 : గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ జి.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని తిమ్మాపురం ఎక్స్‌రోడ్డు వద్ద ఆదివారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం గడితోటకు చెందిన కెంచు రాజేశ్, యాట స్వామిగా గుర్తించారు. వారి వద్ద నుంచి కిలో 2వందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

ఆలేరు రూరల్, అక్టోబర్ 31 : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపించాలని మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జంగ స్వామి, మామిడాల భానుచందర్, కుమ్మరిండ్ల అంజయ్య, జంగ కమల, మడిపెల్లి సురేశ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని కొత్తజాలలో గడపగడపకూ తిరిగి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్‌సింగ్, చెప్యాల మహిపాల్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు..

మోటకొండూర్, అక్టోబర్ 30 : సీఎం కేసీఆర్ వెంట ప్రజానీకం ఉందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన జనాన్ని చేస్తేనే సీఎం కేసీఆర్ వైపే ప్రజలు ఉన్నట్లు తెలుస్తుందన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.


ఆలేరు రూరల్ : కొలనుపాకలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


రాజాపేట : కొత్తజాలలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ ధర్మేందర్‌సింగ్


ఆత్మకూరు(ఎం)లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**10th మెమో పోయినది**

పర్వతపు గౌరి, D/o.పోతులూరు, R/o.అనాజిపురం, మం||పెన్‌పహాడ్, జి||సూర్యాపేట, Roll No.2230107579, March 2022 అను పేరుగల 10th మెమో అనాజిపురం నుండి పెన్‌పహాడ్‌కు ఆటోలో వెళ్తుండగా పోయినది. దొరికినవారు సంప్ర|| సెల్:9347830509.
NLG-

**WANTED**

★ రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**PLOT FOR SALE**

★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059